చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 202/R & T/Rect.2/2016 తేదీ : 21.09.2016

# పత్రికా ప్రకటన

పోలీసు విభాగంలో యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (సివిల్ & ఏ.ఆర్) 494 పోస్టులకు, వార్డర్ పోస్టులకు రిక్రూట్‌మెంట్ కోసం స్త్రీపురుష అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ Rc. No. 202/R & T/Rect.2/2016 తేదీ 22.07.2016న జారీ చేయడం జరిగింది. ఆన్‌లైన్ అప్లికేషన్ ఫారములు దాఖలు చేయడానికి చివరి తేదీ 21.09.2016 సాయంత్రం 5 గం. వరకు సమయం ఉంటుంది. ఈ పోస్టులకు ప్రిలీమినరీ రాత పరీక్ష వివిధ కేంద్రాలలో 06.11.2016 తేదీ ఉదయం 10గం. నుంచి మధ్యాహ్నం 1గం. వరకు జరుగుతుంది. అభ్యర్థులు తమ హాల్ టిక్కట్లను 25.10.2016 తేదీ నుంచి అంటే ప్రిలీమినరీ రాతపరీక్షకు 10రోజుల ముందు నుంచి వెబ్ సైట్ recruitment.appolice.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

2. అభ్యర్థులు పరీక్ష రాయడానికి తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో ఏదో ఒకదానిని ఎంచుకోవచ్చు. 3,86,759 మంది అభ్యర్థులు తెలుగు మాధ్యమాన్ని ఎన్నుకున్నారు. 46,976 అభ్యర్థులు ఇంగ్లీషు మాధ్యమాన్ని ఎన్నుకున్నారు. 215 మంది అభ్యర్థులు ఉర్దూ మాధ్యమాన్ని ఎన్నుకున్నారు.

3. దాఖలైన 4,33,950 ధరఖాస్తులలో

ఎ. స్త్రీపురుష వివరాలు

పురుష అభ్యర్థులు : 3,76,685

మహిళా అభ్యర్థులు: 57,265

బి. కులవివరాలు

ఓ.సీ. అభ్యర్థులు : 55,928 బి.సి. అభ్యర్థులు : 2,35,181

యస్.సి.అభ్యర్థులు : 1,10,310 యస్.టీ. అభ్యర్థులు: 32,531

సి. విద్యార్హతల వివరాలు:

2,67,414 మంది ఇంటర్మీడియట్, 1,48,632 గ్రాడ్యుయేట్లు, 17,885 పోస్టు గ్రాడ్యుయేట్లు.

4. జిల్లావారి వివరాలు:

42,015 శ్రీకాకుళం
32,966 విజయనగరం
36,711 విశాఖపట్నం
35,654 తూర్పుగోదావరి
25,788 పశ్చిమగోదావరి
29,394 కృష్ణా
32,683 గుంటూరు
29,003 ప్రకాశం
22,578 నెల్లూరు
46,010 కర్నూలు
25,001 వైయస్సార్ జిల్లా (కడప)
39,855 అనంతపురం
33,198 చిత్తూరు
3,094 ఆంధ్రప్రదేశ్ బయటివారు

5. ఎవరైనా అభ్యర్థి ఒకటికన్నా ఎక్కువ అప్లికేషన్లు దాఖలు చేసి ఉంటే వెంటనే (apslprb.pc@gmail.com) ఈమెయిల్ ఐడికి తెలియజేయాలి. ఏ అప్లికేషను ఫారమును పరిగణనలోకి తీసుకోవాలో రిజిస్ట్రేషను నెంబరు, పేమెంటు వివరాలతో తెలియజేయాలి. అలా చేయకపోతే అలాంటి అభ్యర్థి అప్లికేషను ఫారం సిస్టమ్‌లో ఆటోమేటిగ్గా తిరస్కరించబడుతుంది. అభ్యర్థికి కాల్ లెటరు జారీ కాదు. సరయిన కాల్ లెటరు పొందడానికి సరయిన సమాచారం అందించడం అభ్యర్థి బాధ్యత. SLPRB,AP ఈ విషయంలో ఎలాంటి బాధ్యత తీసుకోదు. అభ్యర్థి ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టుకు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టుకు కాల్ లెటరు రానందువల్ల హాజరుకాకపోతే SLPRB,AP కు బాధ్యత లేదు.

5. అభ్యర్థి 1. పేరు 2. పుట్టినతేదీ 3. కులం 4. ఫోటో అప్‌లోడ్ 5. సంతకం అప్‌లోడ్ 6. కులధృవీకరణ పత్రం అప్‌లోడ్‌లలో తప్పు చేస్తే సరిచేసుకునే అవకాశం లేదు. ఈ ఆరు వివరాలు కాక, మిగిలిన వివరాల విషయంలో పొరబాటు చేస్తే కరక్షన్ చేసుకునే అవకాశం ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టుకు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టుకు హాజరైనప్పుడు మాత్రమే ఇవ్వబడుతుందని ఇంతకు ముందు కూడా తెలియజేయడం జరిగింది.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్